Regd. No. H. 18.
విడిప్రతి 0-30 పై.
శుక్రవారం 22-1-71

106 అంకణముల ఖాళీ స్థలము అమ్మకము
నెల్లూరు దర్గామిట్టలో బావా కంపెనీకి పడమర భాగమున, పోలీసు పెరేడ్ గ్రౌండుకు తూర్పున అనుకొనియుండు ఖాళీస్థలము షుమారు 106 అంకణములు. వివరములకు:
**American Automobiles,**
9/204, Railway Petters Road,
NELLORE.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 3

22-1-71 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్లో
**THE BRAIN**
టక్కరి దొంగలు
చక్కని కలర్ చిత్రం.

# కావలి అభ్యర్థి ఆర్. డి. ఆర్.

## అధికార కాంగ్రెస్‌లో ముసలం: కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ నివారించడానికి మంత్రి నారపరెడ్డి విశ్వప్రయత్నం

## నెల్లూరు సీటుమీద స్వర్ణ వేమయ్య అభ్యర్థిత్వాన్ని అధికార కాంగ్రెస్ రుద్దుతున్నదా? ఇండికేట్ ముఖ్యులే ఎదురుతిరిగేట్లున్నారు!

# నెల్లూరులో స్వతంత్రుడైతే ఛాన్సు వుండవచ్చు!

నెల్లూరు జిల్లాలో ఇంకా ఎలక్షన్ హడావిడి ప్రారంభం కాలేదు. అభ్యర్థుల నిర్ణయమే ఇంకా అసంపూర్ణంగావుంది. ఒక విధంగా కావలి నియోజకవర్గం అభ్యర్థులు తేలిపోయారు – కాంగ్రెస్‌కు సంబంధించినంతవరకు, నెల్లూరు రిజర్వుడు అభ్యర్థిత్వాలే ముసుగులో వున్నాయి. బహుశా అవి నేడో రేపో ప్రకటితం కావచ్చు.

కావలి అధికారకాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ వులి వెంకటరెడ్డి నియమితుడైన విషయం పాఠకులకు తెలుసు. అట్లనే ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ రేబాల దశరథ రామరెడ్డి వుండబోతారనదికూడా తెలుసు. దశరథరామరెడ్డిగారి అభ్యర్థిత్వం కూడా ఖాయమైంది. ఆయన లాంఛనంగా ప్రచారంకూడా ప్రారంభించారు. దశరథ రామరెడ్డిగారు చాల దీర్ఘంగా ఆలోచించారు, లోతుగా ఆలోచించారు. అన్ని అననుకూలాలతో పోటీచేయవలసి వస్తున్నదనే విషయం గ్రహించేదిగారు. ఒక విధంగా పార్టీకోసం దశరథరామరెడ్డిగారు తన అభ్యర్థిత్వానికి సమ్మతించారనిపిస్తుంది. లేకుంటే వ్యక్తిగతంగా ఈసారి 'గ్లామర్' ఏమీలేదు. అయితే దశరథరామరెడ్డిగారు ఈ అభ్యర్థిత్వంలోని సాధకబాధకాలనుగూర్చి ఆలోచించిననాటికి, నేటికి, ఈ పదిరోజుల్లోనే పరిస్థితిలో ఎంతో మార్పువుంది. ఆనాటి నిరుత్సాహకర వాతావరణం ఈనాడులేదు. అదేదైనావుంటే ఇప్పుడు అధికార కాంగ్రెస్‌కే ఎదురవుతున్నది. అందువల్ల తన నిర్ణయానికి దశరథరామరెడ్డిగారు పశ్చాత్తాపపడటంలేదు.

ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీకూడా తన అభ్యర్థిని ప్రకటించింది. మేము వూహించినట్లే శ్రీ గుజ్జల ఎల్లమందారెడ్డి వారిఅభ్యర్థి. దీనికి సంబంధించి అధికార కాంగ్రెస్, కమ్యూనిస్టులమధ్య ముసుగులో గుద్దులాట ఏదో జరుగుతున్నట్లుంది. కమ్యూనిస్టులతో, ముస్లింలీగుతో తనకేమీ పొత్తు లేదని ప్రధాని ఇందిరమ్మ అంటున్నదేకాని, అదంతా మోసం. దేశస్థాయిలో బహిరంగ చర్చలు ఏర్పాట్లు లేకపోతే పోవచ్చుకాని, ఏ రాష్ట్రానికారాష్ట్రంలో సర్దుబాట్లప్రయత్నం కొనసాగుతున్నది. మన దక్షిణరాష్ట్రాలనే తీసుకుంటే కేరళలో ఈ పార్టీలమధ్య పంపకాలు కుదిరాయి, మద్రాసులో కుదురుతున్నాయి, ఆంధ్రలో కుదరబోతున్నాయి. ఆంధ్రలో కమ్యూనిస్టు–కాంగ్రెస్ సంధానకర్త ఒకరున్నారు, కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి. ఆయన రాజకీయాల్లో పైకివచ్చింది, పదవిని పొందింది ఈ వుభయభాషా ప్రవీణత్వంతోనే. ఇప్పుడు కూడా ఆయనే ఈ 'గురుతరబాధ్యతను' భుజాన వేసుకుని, హైదరాబాదులో మకాం వేసి, మంతనాలు సాగిస్తున్నారు. కమ్యూనిస్టులు రాష్ట్రంలో 8 సీట్లు అడిగారట, అధికారకాంగ్రెస్‌వాళ్లు నాలుగు ఇస్తానన్నారట. ఈ పంపకాలింకా పరిష్కారమైనట్లు లేదు.

నెల్లూరుజిల్లాలోని నియోజకవర్గాలకు సంబంధించి రఘునాథరెడ్డిగారి సాహార్దతను వుపయోగించుకొని, ఏదో ఒక పరిష్కారానికి రావాలని కందుకూరు డివిజనుకు కొత్త అధిపత్యాన్ని పొందిన మంత్రి శ్రీ నారపరెడ్డిగారు ప్రయత్నిస్తున్నారట. కావలి నియోజకవర్గం తన స్వంతమైందిగా భావిస్తున్నట్లుంది నారపరెడ్డిగారు. అందువల్ల ఆ అభ్యర్థిని, అంటే వులి వెంకటరెడ్డిగారిని, గెలిపించుకోవడం తన బాధ్యతగా తలుస్తున్నట్లుంది. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యల్లమందారెడ్డి రంగంలోవుంటే వెంకటరెడ్డి విజయం దుస్సాధ్యమనే అభిప్రాయంతో, ఆయన్ను ఎట్లయినా నిష్క్రమింపచేయాలనే కృషిలో నిమగ్నులైవున్నారట శ్రీ నారపరెడ్డి. అందుకు సాధనంగా శ్రీ రఘునాథరెడ్డిని వుపయోగించుకుంటున్నారని వినికిడి. కమ్యూనిస్టులకు కావలి బదులు నెల్లూరును దత్తంచేసి, తనపని చక్కబెట్టుకోవాలనేది నారపరెడ్డిగారి సంకల్పమంటున్నారు. నెల్లూరుజిల్లావారి నుండి ఎంత ప్రతిఘటనవున్నా, నారపరెడ్డిగారు తనకృషిలో కృతకృత్యులుగాగలరేమోననిపిస్తుంది. చూడాలిమరి!



కందుకూరు డివిజనులోని అధికార కాంగ్రెసులో అనైక్యత ప్రత్యక్షంగానే కనబడుతున్నది. అది పార్లమెంటు అభ్యర్థిత్వం విషయంలో వుత్పన్నమైన అనైక్యతకాదు. జిల్లాపరిషత్తులో రాజుకోవడం ప్రారం

—కొరవ 9 వ పేజీలో

VISIT
**SUBODH AGENCIES**
6 A. C. BUILDINGS
**Trunk Road — NELLORE.**
Phone: 449.
FOR
**ALLWYN REFRIGERATORS**
and
**BOTTLE COOLERS**
King Frige 9 CFT. Queen Frige 7 CFT. Prince Frige 6.25 CFT.
Snow Frige: 5 CFT. Mini Frige: 3.5 CFT.
**Readily available for Cash**
OR
**On Hire Purchase.**
Authorised dealers for the districts of:
NELLORE, ONGOLE, CUDDAPAH, KURNOOL and CHITTOOR.

మీ పెండ్లికోసం
సరికొత్త డిజయిన్లు
తెచ్చియున్నవి.
ద్వారక
(మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు)
ట్రంకురోడ్డు :: నెల్లూరు.
TEL: 946.
Dwaraka Runs along with Fashion.

